క్లుప్తంగా

ప్రజావాణితో సమస్యలు సత్వర పరిష్కారం

బజార్‌హత్నూర్: ప్రజావాణితో సమస్యలు సత్వర పరిష్కారం అవుతాయని మండల ప్రత్యేకాధికారి డీసీవో మోహన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాభూముల సంబంధిచిన సమస్యలను సత్వరమే పరిష్కరించామన్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకం లబ్ధి పొందకుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్యాంసుందర్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో మహేందర్‌రెడ్డి, ఆర్‌ఐలు నూర్‌సింగ్, మహేందర్, విద్యాసాగర్ రెడ్డి, కరుణకర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని మెరుగుపర్చాలి

నేరడిగొండ: విద్యార్థుల పఠన సామర్థ్యాలను మెరుగుపర్చాలని మండల విద్యాధికారి భూమారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి జవాబులను రాబట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మరో 20 రోజుల్లో విద్యార్థుల సామర్థ్యాలు ప్రగతిలో ఉండేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.

నేడు జాబ్‌మేళా

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని మండల మహిళా సమైక్య (ఐకేపీ) కార్యాలయంలో మినీ జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఏపీఎం రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విప్రో సాఫ్ట్‌వేర్, కాగ్నిజెంట్ సాఫ్ట్‌వేర్ ఆఫీస్‌లలో సుమారు 200 సెక్యూరిటీ గార్డు జాబ్స్ ఇవ్వడం జరుగుతుందని, కేఎల్ గ్రూప్ సంస్థ ద్వారా ఇన్ఫోసిస్, అమెజాన్, స్విగ్గి, డిహెచ్‌ఎల్, ఎంఆర్‌ఎఫ్, బ్లింకేట్ కంపెనీలలో ప్యాకింగ్, పికింగ్, లోడింగ్, అన్‌లోడింగ్ విభాగంలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు.

నేడు చెక్కుల పంపిణీ

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలోని రైతువేదికలో శనివారం ఉదయం 11.30 గంటలకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చేతుల మీదుగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ శ్యాంసుందర్ తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నూతన భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తారన్నారు.

ప్రతిఒక్కరికీ ఓటుహక్కు కల్పించాలి

నేరడిగొండ: 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరికీ ఓటుహక్కు కల్పించాలని తహసీల్దార్ ఎంఏ కలీమ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో బీఎల్‌వోలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ మహేశ్, ఆర్‌ఐ నాగోరావ్, సీనియర్ అసిస్టెంట్ మీరాబాయి, జూనియర్ అసిస్టెంట్స్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ

బేల: మండలంలోని చంపెల్లి గ్రామంలో ఎస్టీ బాలికల ఆశ్రమ పాఠశాలను శుక్రవారం రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సరుకుల నిల్వ గది పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి విద్యాబోధన, భోజనం, సౌకర్యాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నీలకంఠ, ఉపాధ్యాయులు మహేశ్, సత్యం పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

బోథ్: సొనాల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత, ఉపాధ్యాయులు భారతి, వరలక్ష్మి పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్యకు నివాళి

బోథ్: తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమురయ్య వర్ధంతిని సొనాల గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. నాయకులు కసిరి పోతన్న, రామాయ శంకర్, సదానందం, పోతన్న, లక్ష్మయ్య, శ్రీకాంత్, సాయి, చిన్నరెడ్డి, కోట రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌అర్బన్: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతిని శుక్రవారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో ఘనంగా నిర్వహించారు. సీపీఎం సీనియర్ నాయకులు బండి దత్తాత్రి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ముగ్గురిపై కేసు

ఆదిలాబాద్‌టౌన్: మైనర్ బాలురను పనిలో పెట్టుకున్న ముగ్గురు యజమానులపై వన్‌టౌన్, టు టౌన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. పట్టణంలోని భుక్తాపూర్‌లో గల మదీనా హోటల్‌లో 15 ఏళ్ల బాలుడిని పనిలో పెట్టుకున్న అబ్దుల్ హసీబ్‌పై కేసు నమోదు చేసినట్లు టు టౌన్ సీఐ కరుణాకర్ రావు తెలిపారు. అదే విధంగా వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మదీన బెడ్ వర్క్స్, భంశీ మటన్‌షాపులో ఇద్దరు మైనర్ పిల్లలను పనిలో పెట్టుకున్న యజమానులు షేక్ ఫరీద్, ప్రవీణ్‌లపై కేసు నమోదు చేసినట్లు సీఐ సునీల్ కుమార్ తెలిపారు.

వంతెన కష్టాలు..!

- వాగులపై నిర్మించని బ్రిడ్జిలు
- వరదొస్తే బాహ్యప్రపంచానికి దూరం
- గిరిజనులకు తప్పని తిప్పలు



కన్నాపూర్ తండా వాగును దాటుతున్న వైద్య సిబ్బంది (ఫైల్)

సిరికొండ: అవి మారుమూల గిరిజన పల్లెలు.. కనీస సౌకర్యాలు కూడా ఉండవు. గ్రామాలకు వెళ్లాలంటే రోడ్డు కూడా ఉండదు. కాలినడకన వాగులు, వంకలు దాటుకుంటూ.. ప్రయాణం చేయాలి. వర్షకాలంలో వరదలు వస్తే బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయి.

బాహ్య ప్రపంచానికి దూరం..

మండలంలోని తుమ్మల్‌పాడ్ సమీపంలో వాగు, జెండగూడ, నారాయణపూర్ గ్రామాల వాగును దాటి రావాలి. కానీ వాగుపై వంతెన నిర్మాణం చేపట్టక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అలాగే మండలంలోని కన్నాపూర్ తండా గ్రామానికి చేరుకోవాలంటే పెద్దవాగు దాటి వెళ్లాలి. వీటితో పాటు లఖంపూర్, దాని అనుబంధ గ్రామాలతో పాటు వానాకాలం వచ్చిందంటే వారి కష్టాలు వర్ణణాతీతం. అత్యవసర సమయంలో ఇక అంతే సంగతి. గర్భిణులను నెలవారి పరీక్షలకు తీసుకెళ్లాలన్న, 108 వాహనం వెళ్లాలన్న సహసం చేయాల్సిందే. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించి వాగులపై వంతెనలు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రాకపోకలకు అంతరాయం



మా గ్రామ ప్రజలకు వానాకాలం వచ్చిందంటే వణుకుపుడుతుంది. ఎక్కడ అత్యవసరం వస్తుందో ఎక్కడ వాగు దాటాల్సి వస్తుందో అని భయపడుతాం. వాగు చిన్న వర్షానికే పొంగి పోర్లుతుంది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది.

– గోవర్ధన్ నాయక్, తుమ్మల్‌పాడ్

ప్రభుత్వానికి విన్నవిస్తాం

వాగుకు అవతల వైపు ఉన్న గ్రామాల ప్రజల కష్టాలు తీర్చడం కోసం వాగులపై వంతెనలు నిర్మాణం కోసం ప్రజల తరుపున ప్రభుత్వానికి విన్నవిస్తాం. వాస్తవంగా వాగులపై వంతెనలు లేక ప్రజలు వానాకాలంలో ఇబ్బంది పడుతున్నారు. ప్రజల సమస్యలను ప్రజా ప్రతినిధులకు తప్పకుండా వివరిస్తాం.

– రఘురాం, మాజీ సర్పంచ్, కన్నాపూర్

అందుబాటులో యూరియా



మాట్లాడుతున్న వ్యవసాయాధికారి కృష్ణవేణి

నేరడిగొండ: మండలంలో అవసరమైన యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయాధికారి కృష్ణవేణి అన్నారు. శుక్రవారం పీఏసీఎస్ కార్యాలయాన్ని సందర్శించారు. రైతులకు పంపిణీ చేస్తున్న యూరియా వివరాలపై ఆరా తీశారు. నేరడిగొండ మండలానికి ఇప్పటి వరకు 5,328 బస్తాల యూరియా నిల్వ ఉందని, ఎరువుల కొరత లేదన్నారు. అవసరమున్న రైతులు యూరియాను తీసుకెళ్లాలని కోరారు. ఆమె వెంట నేరడిగొండ పీఏసీఎస్ సీఈవో బారే నాగభూషణ్ ఉన్నారు.

మొక్కలతోనే మానవ మనుగడ

మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని మండల వ్యవసాయాధికారి కృష్ణవేణి అన్నారు. ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఆ సంఘ ఆడిటర్ జలాల్, ఏఈవో శ్యామ్, సాబ్లే కిషోర్, డైరెక్టర్‌లు, సీఈవో బారే నాగభూషణం, కె.గంగన్న, రాజేందర్, సంతోష్, గఫార్, తులసిరాం పాల్గొన్నారు.

సమ్మె విజయవంతం చేయండి



సమావేశంలో పాల్గొన్న ఆర్టిజన్ నాయకులు

గుడిహత్నూర్: జిల్లా వ్యాప్తంగా విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులను ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్‌చేస్తూ ఈనెల 14 నుంచి చేపడతున్న నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకుడు రాథోడ్ సంజీవ్, కన్వీనర్ సత్యవాన్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని మన్నూర్ సబ్‌స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. లేబర్ కోడ్ 4ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మహ్మద్ మూసా, బండారి శ్రీనివాస్, వెంకటేశ్, శంకర్ పాల్గొన్నారు.

హైదరాబాద్ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



తరలివెళ్తున్న నాయకులు

తాంసి: హైదరాబాద్‌లో ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కాంగ్రెస్ సమావేశానికి మండల నాయకులు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. నాయకులు సంతోశ్, రామన్న యాదవ్, సుభాష్ రెడ్డి, గంగన్న ఉన్నారు.

నేరడిగొండ: బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనానికి శుక్రవారం భారీగా మండల కేంద్రం నుంచి భారీగా తరలివెళ్లారు. ఆడే గజేందర్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కైలాస్‌నగర్: హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ బహిరంగ సభకు శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు.

సాత్నాల: మండలంలోని నాయకులు హైదరాబాద్ కాంగ్రెస్ సభకు తరలివెళ్లారు. మల్లికార్జున్ ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే సభ ద్వారా పార్టీ పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో పెందూర్ మోహన్, సోయం అన్వేష్, రాందాస్, వెంకట్రావు, తానాజీ, సుధాం రెడ్డి, విఠల్, నరేశ్ పాల్గొన్నారు.

బోథ్: హైదరాబాద్‌లో శుక్రవారం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే పాల్గొంటున్న సభకు బోథ్, సొనాల మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు బయలుదేరి వెళ్లారు. వివిధ గ్రామాల నుంచి ప్రత్యేక వాహనాల్లో వెళ్లారు.

అటవీహక్కు చట్టంపై అవగాహన ర్యాలీ



మొక్కలు నాటుతున్న గిరిజనులు

నార్నూర్: సీపీఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో గాదిగూడ మండలంలోని మారెగాం గ్రామంలో శుక్రవారం అటవీహక్కు చట్టంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మొక్కల సంరక్షణ, పెంపకంపై అవగాహన కల్పించారు. అకాడి స్థలంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ.. అటవీలో మొక్కల ఉత్పత్తి తగ్గుతుందని వాటి పెంచేందుకు సంస్థ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంస్థ టీపీ రాథోడ్ దిలీప్, ఎఫ్‌బివో కళ్యాణి, సీసీలు శ్రీరాం, జగ్గేరావు, సీమ, ఆరుణ, గ్రామ పటేల్ మాన్కు, హన్మంతు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న డీపీవో రమేశ్

ఇంద్రవెల్లి: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డీపీవో రమేశ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, పారిశుద్ధ్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలన్నారు. పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, ఎంపీవో జీవన్‌రెడ్డి, ఏపీవో జాదవ్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

విద్యార్థులకు సామగ్రి అందజేత

భీంపూర్: మండలంలోని గుబిడిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెన్నులు, నోట్‌బుక్స్ శుక్రవారం అందజేశారు. ఎంపీడీవో గోపాలకష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు గంపల ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి అభయ్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాలి

తాంసి: గ్రామాల్లో పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాలని మండల ప్రత్యేకాధికారి వెంకటరమణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పారిశుద్ధ్య, ఆరోగ్య కార్యక్రమాలపై అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మోహన్ రెడ్డి, మండల వైద్యాధికారి శ్రావ్యవాణి, ఏపీవో సంగీత పాల్గొన్నారు.

లింగ వివక్షత చూపొద్దు

ఆదిలాబాద్‌టౌన్: లింగ వివక్షత చూపవద్దని మిషన్ శక్తి మహిళ సాధికార కేంద్రం కోఆర్డినేటర్ యశోద అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐటీఐ కళాశాలలో లింగ సమానత్వంపై అవగాహన కల్పించారు. ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే డయల్ 100, సఖీ కేంద్రానికి సమాచారం ఇవ్వాలన్నారు. ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, లెక్చరర్లు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

భీంపూర్: మండలంలోని ధనోర నుంచి కరంజీ(టి) గ్రామానికి వెళ్లే రోడ్డు అధ్వానంగా మారడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్‌ఎస్ మండల నాయకులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే రోడ్డు మార్గానికి తాత్కాలిక మరమ్మతులు చేయిస్తున్నారు. శుక్రవారం పనులను బీఆర్‌ఎస్ నేతలు పరిశీలించారు.

హాస్టల్ పరిశీలన

బోథ్: మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ హాస్టల్‌ను ఎంపీడీవో రమేశ్ శుక్రవారం పరిశీలించారు. అన్నంలో పురుగులు వస్తున్నాయన్న ఆరోపణ నేపథ్యంలో హాస్టల్‌లోని సరుకులను , బియ్యాన్ని పరిశీలించారు. నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలన్నారు.

విద్యార్థికి సన్మానం

తలమడుగు: ఇటీవల వెలువడిన పీజీకల్ ఎంట్రెన్స్ టెస్ట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో 12వ ర్యాంకు సాధించిన మండల కేంద్రానికి చెందిన నీలగిరి సాయిమిత్రని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరి బాయి శుక్రవారం అభినందించి శాలువాతో సన్మానించారు.

టైలరింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభం

తలమడుగు: ఆదిలాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని పల్సి(కె) గ్రామంలో ఆదివాసీ మహిళల కోసం ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు మంద అశోక్, ప్రధానోపాధ్యాయులు సురేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బోథ్: బోథ్ పట్టణంలో కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మాసం అనిల్ కుమార్ తెలిపారు. శనివారం ఉదయం 10:30 గంటలకు ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

బోథ్: ఆదిలాబాద్‌లో ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో సొనాల గ్రామానికి చెందిన వివేకానంద పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జూన్ 21న ఆయూష్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన యోగా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఉత్తమ ప్రదర్శన ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రశంసా పత్రాలను అందజేశారు.

వైద్యుల సూచనలు పాటించాలి



మురుగునీటిని తొలగిస్తున్న వైద్య సిబ్బంది

ఇంద్రవెల్లి: గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యాధికారుల సూచనలు పాటించి ఆరోగ్యంగా ఉండాలని ఇంద్రవెల్లి ప్రభుత్వ వైద్యాధికారి పూజిత అన్నారు. శుక్రవారం మండలంలోని గట్టెపల్లి, కొలాంగూడ, జాలంతండా, నవగూడ గ్రామాల్లో పర్యటించి, ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. స్వచ్ఛత, పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత శుభ్రత, పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సురేశ్, వైద్య సిబ్బంది మని, ఆశ పాల్గొన్నారు.

నేరడిగొండ: వర్షాకాలంలో దోమలు వ్యాప్తి చెందకుండా నియంత్రించినప్పుడే వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని హెచ్‌ఈవో పవార్ రవీందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని తర్లం(బి), తర్లం (కె) గ్రామాల్లో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. కొబ్బరి బోండాలు, కూలర్లు, డ్రమ్ముల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు.

- గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్‌ఈవో పవార్ రవీందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని తర్లం (బి), మంగళిమోట గోండుగుడా గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ప్రజలకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. ఎంఎల్‌హెచ్‌పీ వాణీ, హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్, హెల్త్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి, ఏఎన్‌ఎంలు గంగామణి, శ్యామల, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని హమాలీవాడ అర్బన్‌హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ సుమలత అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని భుక్తాపూర్ కాలనీ వార్డు నం.45లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బీపీ, షుగర్, దగ్గు, జ్వరం బారిన పడిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రెహాన్, సీవో రజిత, పుష్పలత, రమాదేవి, సునంద, వైద్య సిబ్బంది నాగరాజు, రంజీత్, నాగభూషణం, నావిద్, మోసిన్, బండారి సతీష్ పాల్గొన్నారు.

సాత్నాల: వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని డాక్టర్ ఇక్రం ముద్దీన్ అన్నారు. మండలంలోని మంగుర్ల గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి, ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు. ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆడెల్లా, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

భీంపూర్: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. మండల వైద్యాధికారి నిఖిల్ రాజ్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైద్య విస్తరణ అధికారి జ్ఞానేశ్వర్, సిబ్బంది రోహిదాస్, మేఘా, విష్ణు కుమార్, రజిని పాల్గొన్నారు.

జైనథ్: మండల కేంద్రంలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో వసంత, సిబ్బంది అంజయ్య, ఏఎన్‌ఎం గంగామణి, గంగమ్మ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



మాట్లాడుతున్న డీఈవో శ్రీనివాస్‌రెడ్డి

ఇచ్చోడ: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నట్లు డీఈవో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కామగిరి ప్రాథమిక పాఠశాలలో గ్రామస్తులు నక్కల సంతోష్‌రెడ్డి, నిమ్మల సుధాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగ్‌లు విరాళంగా అందచేసిన వాటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో కేతవత్ బిక్కు, ప్రధానోపాధ్యాయులు శ్రీధర్‌బాబు, పాఠశాల చైర్మన్ రాజమణి, మహేందర్‌రెడ్డి, నారామణరెడ్డి, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సీమంతం

తలమడుగు: మండల కేంద్రంలోని 2వ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు శుక్రవారం సీమంతం నిర్వహించారు. రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీ హాజరై గర్భిణులకు పండ్లు, పూలు, స్వీట్‌లను అందించారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, కటిపెల్లి సునీత రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు మంజుల, రమణ, పద్మ పాల్గొన్నారు.

ఘనంగా జోగు రామన్న జన్మదిన వేడుకలు



నోట్‌బుక్స్ అందజేస్తున్న సతీష్ పవార్



రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న జోగు రామన్న

- 465 మంది కార్యకర్తల రక్తదానం

ఆదిలాబాద్‌టౌన్: మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న జన్మదిన వేడుకలను శుక్రవారం నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో వేడుకలు జరిపారు. ఉదయం పట్టణంలోని శాంతినగర్‌లో గల సాయిబాబా మందిరంలో జోగు రామన్న దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పార్టీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. రిమ్స్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఎస్టీయూ భవన్‌లో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు 465 మంది రక్తదానం చేశారు. రక్తదాతలకు సర్టిఫికెట్లను అందజేశారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అజయ్, మెట్టు ప్రహ్లాద్, మాజీ జెడ్పీటీసీ చారులత, దాసరి రమేశ్, రాజన్న పాల్గొన్నారు.

నోట్‌బుక్‌ల పంపిణీ

బేల: మండలంలోని పోనాల, చప్రాల, చంపెల్లిగ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మాజీ మంత్రి జోగు రామన్న జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం అడనేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి 500 మంది విద్యార్థులకు నోట్‌బుక్‌లు పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మన్ సతీష్ పవార్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రావుత్ మనోహర్, ప్రమోద్‌రెడ్డి, ఠాక్రే గంభీర్, జక్కుల మధుకర్, దేవన్న, తేజ్‌రావు, ఠాక్రే తన్‌బా పాల్గొన్నారు.

'రిమ్స్‌లో నాణ్యమైన వైద్యం అందడం లేదు'

ఆదిలాబాద్‌టౌన్: రిమ్స్ ఆస్పత్రిలో రోగులకు నాణ్యమైన వైద్యం అందడం లేదని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ విశారదన్ మహరాజ్ అన్నారు. జిల్లాలో జరుగుతున్న లక్ష కిలో మీటర్ల మా భూమి రథయాత్రలో భాగంగా శుక్రవారం రిమ్స్ ఆస్పత్రిని సందర్శించారు. రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, డయాలసిస్ వార్డు, అత్యవసర చికిత్సలు, కార్డియాలజీ నెఫ్రాలజీ వార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడారు. రోగులకు పెట్టే భోజనాన్ని తిని చూశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రిమ్స్ ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందడం లేదని, కార్డియాలజిస్ట్, నెఫ్రాలజిస్ట్ లేకపోవడంతో అత్యవసర సమయంలో రోగులు మృత్యువాత పడుతున్నారని తెలిపారు. నాయకులు అన్నల లక్ష్మణ్, అగ్గిమల్ల గణేష్, దర్శనాల సుష్మ, శ్యామల, మంజుష, నవీన్, సంతోష్, గంగన్న, దివ్యవాణి పాల్గొన్నారు.

'కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్రం'

ఆదిలాబాద్‌అర్బన్: కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆశ, మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికులకు నెలకు రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మాజీ సీఎం రోశయ్య సేవలు మరువలేనివి

ఆదిలాబాద్‌టౌన్: మాజీ ముఖ్యమంత్రి రోశయ్య సేవలు మరవలేనివని ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు చింతవార్ రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కన్యక పరమేశ్వరీ ఆలయంలో ఆయన జయంతి నిర్వహించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. నాయకులు కొట్టవార్ రాజేశ్వర్, ప్రకాష్, దినకర్, జనగం సంతోష్, సంజయ్, హరీశ్, రాజేష్ పాల్గొన్నారు.